క్లుప్తంగా

భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

చాట్రాయి: ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ పేర్కొన్నారు. మండలంలోని పోలవరంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో పలు భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బిల్లుల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తనతో సంప్రదించాలని, నిధులు త్వరితగతిన విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఏఈఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు సత్యాలపాడు విద్యార్థిని



సత్యాలపాడు(గంపలగూడెం): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ టీమ్‌లో గంపలగూడెం మండలం సత్యాలపాడు హైస్కూలు విద్యార్థిని మారాబత్తుల హారిక ఎంపికై ంది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల వేమన జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 18, 19, 20 తేదీల్లో జరిగిన అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ ఎంపిక చేశారు. ఈ బాలిక వచ్చే జనవరిలో చత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయపోటీల్లో పాల్గొంటుంది. హారికకు తగిన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు గోపాలరావును హెచ్‌ఎం శేషం రాజు అభినందించారు.

ఆరోగ్య కేంద్రంలో సేవలు ప్రశంసనీయం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు అందుతున్న వైద్య సేవలు ప్రశంసనీయమని మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు కొనియాడారు. కొండపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడి వైద్య సేవలపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. వైద్యశాలలో సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.పద్మావతి ఆయనకు వివరించారు.

త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు జెడ్పీ బాలికలు



మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్ మంగళవారం తెలిపారు. ఈ నెల 17న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 విభాగంలో 10వ తరగతి విద్యార్థిని మోగులూరి శైలజ, అండర్-14 విభాగంలో 8వ తరగతి బాలిక మేఘన ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా బాలికలకు శిక్షణ ఇచ్చిన పీఈటీలు సురేంద్రబాబు, వహీదాబేగం, శ్రీనివాసరావు, బాలికలను అభినందించారు.

అమెరికన్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

అతి తక్కువ బరువు గల శిశువు జననం, సంరక్షణ



నూజివీడు: నెలలు నిండకుండానే అతి తక్కువ బరువుతో జన్మించిన శిశువుకు రెండు నెలల పాటు వైద్యచికిత్సను అందించి, సంరక్షించి మంగళవారం తల్లికి అప్పగించారు. పట్టణంలోని అమెరికన్ ఆస్పత్రి వైద్యులు. పట్టణ పరిధిలోని గిఫర్డ్ మెమోరియల్ (అమెరికన్) ఆస్పత్రికి ద్వారకాతిరుమల సమీపంలోని తాళ్లగూడెంకు చెందిన కొప్పుల లక్ష్మి, సురేంద్ర దంపతులు కాన్పు నిమిత్తం రాగా, ఈ ఏడాది సెప్టెంబర్ 29న నెలలు నిండకుండానే కొప్పుల లక్ష్మికి పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో ఆస్పత్రి వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్స ద్వారా కాన్పు చేశారు. తల్లీ బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నారు. సాధారణంగా ఆరోగ్యవంతులైన పిల్లలు రెండున్నర కిలోలకు పైగా బరువు ఉంటారని, కొప్పుల లక్ష్మికి జన్మించిన మగ శిశువు కేవలం 800 గ్రాములు మాత్రమే ఉండడం అరుదైన సంఘటనగా చిన్నపిల్లల డాక్టర్ ఎడ్విన్ రాజ్ తెలిపారు. దాదాపు రెండు నెలలు 24 గంటల పర్యవేక్షణలో బాబును సంరక్షిస్తూ అన్ని రకాల వైద్య సేవలను అందించారు. ప్రస్తుతం బాబు పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. మహా నగరాలలోని కార్పొరేట్ ఆస్పత్రులలో చేసే ఆపరేషన్లను, ఇతర వైద్య సేవలను గిఫర్డ్ మెమోరియల్ (అమెరికన్) ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. లక్ష్మికి గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సోనియా బృందం ఎంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి తల్లీబిడ్డను క్షేమంగా మంగళవారం డిశ్చార్జ్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నగదు చెల్లించే వైద్య సేవలకు, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన వ్యత్యాసం ఉండదని, అపోహలకు తావు లేకుండా సమీపంలోని ప్రజలంతా అమెరికన్ ఆస్పత్రి లో వైద్య సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే రక్షణనిధి



తిరువూరు రెండో వార్డులో పల్లెకు పోదాం డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



నూజివీడులో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



జి.కొండూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



ఏ.కొండూరు మండలం కుమ్మరికుంట్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



గొల్లపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



కనసానపల్లిలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

తిరువూరు: పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పలు పథకాలు అమలు చేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. తిరువూరు రెండో సచివాలయ పరిధిలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులు, లబ్ధిపొందిన వారి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ప్రారంభించారు. ప్రతి వార్డులో రూ.7 కోట్లకు పైగా నిధులను లబ్ధిదారుల ఖాతాకే నేరుగా ప్రభుత్వం జమచేసిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యా కానుక, స్త్రీ శిశు సంక్షేమం, రైతు భరోసా, ఆసరా తదితర పథకాల ద్వారా లబ్ధి పొందిన వారితో ఎమ్మెల్యే ముఖాముఖి నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, ప్రకాష్‌రెడ్డి, నిర్మల, నాయకులు నాగేశ్వరరావు, వేణుబాబు, చెన్నారావు, సత్యనారాయణ నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఏ.కొండూరులో..

ఏ.కొండూరు: ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సచివాలయాల వ్యవస్థ ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగనమోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో మంగళవారం పల్లెకుపోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే ప్రజా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం కల్పించారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే అర్హులందరికీ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు భూక్య గనియా, సర్పంచ్ గీతా మహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు చెన్నారావు, సతీష్ పాల్గొన్నారు.

సీఎంగా మళ్లీ జగనే రావాలి

నూజివీడు: దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్నారని, ఈ నేపథ్యంలో మరోమారు సీఎంగా వైఎస్ జగనే రావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని 9, 10 వార్డులకు సంబంధించిన ఐదో సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వార్డు సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో నాలుగున్నరేళ్లలో రూ.21.87 కోట్లను ప్రజలకు అందించినట్లు తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రాము, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ చరణ్, కౌన్సిలర్లు బాణావతు రంగారావు, మీర్ అంజాద్ అలీ పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: స్థానిక సచివాలయం-2 పరిధిలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను నాయకులు ఎగురవేశారు. అనంతరం గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును సచివాలయంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లీలాశ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మెన్ రాంబాబు, సర్పంచ్ అరుణ,నాయకుడు సాంబశివరావు పాల్గొన్నారు.

కొమ్మిరెడ్డిపల్లిలో..

తిరువూరు: మండలంలోని కొమ్మిరెడ్డిపల్లిలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి గ్రామంలో వివిధ అభివృద్ధి పథకాల వివరాలను తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడానికి పల్లెకుపోదాం నిర్వహిస్తున్నట్లు నాగనర్సిరెడ్డి తెలిపారు. గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్, ఏసురత్నం పాల్గొన్నారు.

కేతనకొండలో..

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగాలని కేతనకొండ సర్పంచ్ నెలకుర్తి నళినీ ఆశాలత అన్నారు. గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమం ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు. లబ్ధిదారుల వివరాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు వెంకటేష్ పాల్గొన్నారు. కొండపల్లి నాలుగో సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ, సచివాలయాల కన్వీనర్లు మిక్కిలి శరభయ్య, లంకే అంకమోహనరావు, వార్డు కౌన్సిలర్లు సంక్షేమ అభివృద్ధి పథకాల బోర్డు ఆవిష్కరించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

నరసాపురం(విస్సన్నపేట): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామ సచివాలయం-2 పరిధిలో పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ముతరాజుపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

నూజివీడు: మండలంలోని గొల్లపల్లిలో సచివాలయం-2 పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు తెలియజేసే బోర్డును జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష ఆవిష్కరించారు. సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ శాంతకుమార్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పోలిమెట్ల శివ, గ్రామ అధ్యక్షుడు రంగారావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు లెనిన్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మద్దతు ఇవ్వండి

ఆగిరిపల్లి: పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడుతున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు కోరారు. కనసానపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కోటపాడులో మంగళవారం నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డుని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ , మండల సచివాలయాల కన్వీనర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్బీకే భవనం ప్రారంభం

మైలవరం: రెడ్డిగూడెం మండలం రంగాపురంలో బుధవారం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. రంగాపురలో ఉదయం 10గంటలకు రైతు భరోసా కేంద్రం భవనాన్ని, వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

సారా తయారీ కేంద్రాలపై ఎస్ఈబీ దాడులు

తిరువూరు: కాపుసారా కట్టడికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు మంగళవారం తిరువూరు ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించారు. ఏకొండూరు మండలం గోపాలపురం తండాలో సారా తయారీకి ఉపయోగించే 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారా, ద్విచక్ర వాహనం స్వాధీనపరచుకున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ గురవయ్య తెలిపారు. సారా తయారు చేస్తున్న గోపాలపురం తండా వాసి నాగరాజును అరెస్టు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించారని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే విద్యుత్ అదాలత్



నూజివీడు: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే విద్యుత్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల అదాలత్ అధ్యక్షుడు ఎన్.విక్టర్ ఇమ్మానియేలు అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లో ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల హక్కులను కాపాడటం ఎంతో ముఖ్యమని, అదే విధంగా వాడుకున్న విద్యుత్‌కు సంబంధించిన బిల్లులను వినియోగదారులు సకాలంలో చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను అదాలత్ దృష్టికి తీసుకొచ్చారు. అదాలత్‌లో అదాలత్ సాంకేతిక సభ్యుడు కే వెంకటకృష్ణ, ఆర్థిక సభ్యులు ఆర్ సీహెచ్ శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు ఏ సునీత, ఏపీసీపీడీసీఎల్ విజయవాడ ఎస్ఈ మురళీమోహన్, నూజివీడు ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే మేకా ప్రతాప్



సీఎంను కలిసిన ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, ఆయన తనయుడు వేణుగోపాల అప్పారావు

నూజివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మంగళవారం తాడేపల్లిలో సీఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఇటీవల నూజివీడులో అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసిన కార్యక్రమం విజయవంతం కావడం, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పలు హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయడంపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు. పేద రైతులకు భూములపై శాశ్వత హక్కులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఒక చారిత్రికమైన అంశమని, దీనివల్ల నియోజకవర్గంలోని ఎంతో మంది పేదలకు లబ్ధి కలుగుతుందని వారి తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు మేకా వెంకట వేణుగోపాల అప్పారావు(చంటినాయన) ఉన్నారు.

ఫ్లోరసిస్ సామాజిక సర్వే

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): వెంగలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కొత్తూరు తాడేపల్లి గ్రామంలో మంగళవారం ఫ్లోరసిస్ సామాజిక సర్వే కార్యక్రమం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాధురీ, జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ బద్రినాథ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కలుషితమైన నీటిని తాగడం వలన, నల్లఉప్పు కలిసిన తాగునీరు తాగడం వలన ఫ్లోరసిస్ వ్యాధి వస్తుందన్నారు. దీని వలన కీళ్లు బలహీనపడి శక్తి కోల్పోతారన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని తాగడం వలన ఫ్లోరసిస్‌ను అరికట్ట వచ్చన్నారు. స్థానిక ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థుల దంతాలను పరీక్షించారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

ఏ.కొండూరు: వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మోనిషా అన్నారు. మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి తీయడంలో ఎండిన ఆకులు, చెత్త కలవకుండా తీసి నీడలో ఆరబెట్టి నిల్వ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు తేమ శాతం పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టిబాబు, వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, ఎం. రవికుమార్, ఏఈఓ రామచంద్రరావు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధే జగనన్న లక్ష్యం

ముసునూరు: గ్రామాల సమగ్ర అభివృద్ధే జగనన్న ప్రధాన లక్ష్యం అని జెడ్పీటీసీ డా.వరికూటి ప్రతాప్, ఎంపీపీ కొండా దుర్గాభవాని అన్నారు. ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళవారం చెక్కపల్లి సచివాలయం వద్ద ఈఓపీఆర్డీ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. సచివాలయ క న్వీనర్ టి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ రాజానాయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వలంటీర్లతో కలసి పార్టీ నేతలు జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ టి.రాధిక, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి పాల్గొన్నారు.

పశుపోషకులకు ప్రోత్సాహం

ముసునూరు: పశు పోషకులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహకాలను అందిస్తుందని పశు సంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ నెహ్రూబాబు పేర్కొన్నారు. కొర్లగుంటలో నూజివీడు ఉప సంచాలకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ సత్యనారాయణ, పశుగణన అభివృద్ధి అధికారి డా.శ్రీనివాస్, పశు వైద్యాధికారి వెంకట చైతన్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరువూరురూరల్: మండలంలోని టేకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని చౌటపల్లి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ ముత్తమాల సీతారామయ్య తెలిపారు. చౌటపల్లి సర్పంచ్ రాజేశ్వరి, సొసైటీ సీఈఓ కృష్ణారావు, పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం, సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు




సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

నూజివీడు: పేదల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప మానవతా వాది అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఈ నెల 17న నూజివీడులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించిన సందర్భంగా హెలీప్యాడ్ వద్ద తనను కలిసిన నియోజకవర్గానికి చెందిన తొమ్మిది మందికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.10 లక్షలను సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేశారు. వీటికి సంబంధించిన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు లబ్ధిదారులకు అందజేశారు. బానోతు సావిత్రి (నూజివీడు పట్టణం) రూ.2లక్షలు, బొకినాల అవంతిక (తుక్కులూరు), మహమ్మద్ నజీబుల్లా (నూజివీడు), మందపాటి రమేష్(అన్నవరం), శీలం నాగమురళీకృష్ణ (నూజివీడు), సాదం గోపీనాథ్ (ఆగిరిపల్లి), తాళ్లూరి గోపాలస్వామి(అక్కిరెడ్డిగూడెం), వీరమల్ల తంబిబాబు (ఈదర), పెదగమళ్ల కృపారాణి (మర్లపాలెం)కి ఒకొక్కరికి రూ.లక్ష చొప్పున మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ సభ పూర్తయిన తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెలీప్యాడ్ వద్ద రెండున్నర గంటలు నిల్చొని ప్రజల సమస్యలు విని, వారి సమస్యలు పరిష్కరించారని, ఇలా దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయడం లేదన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కొలుసు సౌమ్య, తుక్కులూరు సర్పంచ్ తొమ్మండ్రు బుజ్జి, నాయకుడు పాలడుగు నాని పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు చర్యలు

ఎమ్మెల్యే రక్షణనిధి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: దీర్ఘకాలంగా పేదలు సాగుచేస్తున్న అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు నిర్ణయించినందున రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి ఆదేశించారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్లు, రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరువూరు నియోజకవర్గంలో 2003కు ముందు అసైన్డ్ భూములు పొందిన పేదలకు, వారి వారసులకు రిజిస్ట్రేషన్ చేసి, పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తిరువూరు నియోజకవర్గంలో 2,503 ఎకరాలు అసైన్డ్ భూములలో 2,854 మంది పట్టాదారులకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు, విస్సన్నపేట జెడ్పీటీసీ సభ్యులు రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల స్థితిగతులను మార్చిన నవరత్నాలు

ఎమ్మెల్యే రక్షణనిధి



అమ్మిరెడ్డిగూడెంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

అమ్మిరెడ్డిగూడెం(గంపలగూడెం): పేదల స్థితిగతులను నవరత్న పథకాలు మార్చాయని ఎమ్మెల్యే కే రక్షణనిధి పేర్కొన్నారు. గంపలగూడెం మండలం అమ్మిరెడ్డిగూడెంలో మంగళవారం రాత్రి నిర్వహించిన పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన అభివృద్ధి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాదిగలు ఐకమత్యంతో ఉండాలి



మాదిగల ఆత్మీయ వనసమారాధన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: నియోజకవర్గంలోని మాదిగ సోదరులందరూ ఐకమత్యంతో ఏకతాటిపై ఉండాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ వనసమారాధన కార్యక్రమం వాల్ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముసునూరు జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, తుక్కులూరు సర్పంచ్ బుజ్జి, మాజీ కౌన్సిలర్ లవకుమార్, జమలయ్య, కృపారావు, సుధాకర్, ఆదినారాయణ, దాసు, కృపారావు, రాంబాబు, భుజంగరావు, డీడీ సాల్మాన్, కిషోర్ పాల్గొన్నారు.

పెరటికోళ్ల పంపిణీ



ఏ.కొండూరు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని జెడ్పీటీసీ భూక్య గనియా పేర్కొన్నారు. చైతన్య మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా గ్రూపు సభ్యులకు 35 యూనిట్లు పెరటి కోళ్లను అందించామన్నారు. కోళ్లను పెంచి వాటితో అధిక లాభాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం ఆర్. సత్యం పాల్గొన్నారు.

8 నుంచి అంగన్‌వాడీ సమ్మె

మైలవరం: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనాలని సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సీహెచ్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మైలవరం సీడీపీఓ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం హామీ ప్రకారం అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని, సుప్రీం కోర్టు ఉత్తర్వులు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని కోరుతూ నిరవధిక సమ్మె జరుగుతుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మన రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్స్, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని సీడీపీ పుష్పలతకు అందజేశారు.